క్లుప్తంగా

13న చెవిరెడ్డి పరిచయ కార్యక్రమాలు

సింగరాయకొండ(మర్రిపూడి): వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పరిచయ కార్యక్రమాలు మండలంలో ఈ నెల 13న నిర్వహించనున్నట్లు మంత్రి సురేష్ క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. శనివారం ఉదయం 9.30 గంటలకు పొన్నలూరు, 11.30 గంటలకు జరుగుమల్లి, మధ్యాహ్నం 1.30 గంటలకు టంగుటూరు, 3 గంటలకు సింగరాయకొండ, సాయంత్రం 5.30 గంటలకు కొండపి , రాత్రి 8 గంటలకు మర్రిపూడి మండలంలో పరిచయ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఆయా మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

నేడు లక్ష్మక్కపల్లిలో ఆత్మీయ సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న బొర్రారెడ్డి

పీసీపల్లి: మండల పరిధిలోని లక్ష్మక్కపల్లిలో కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ ఆత్మీయ సమావేశం గురువారం సీనియర్ నాయకుడు బద్దెల రత్నారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ బొర్రారెడ్డి తెలిపారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో బుధవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఎంపీపీ అత్యాల జనన్య, జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, ఎంపీటీసీ కొండారెడ్డి, బద్దెల రత్నారెడ్డి, మాలకొండారెడ్డి పాల్గొన్నారు.

150 మంది బైండోవర్

పీసీపల్లి: మండలంలో ఇప్పటి వరకు 150 మందిని బైండోవర్ చేసినట్లు ఎస్సై రమేష్‌బాబు తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో ఎవరైన శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గొడవలకు దూరంగా ఉండండి

సింగరాయకొండ(మర్రిపూడి): రౌడీషీటర్లు ఎన్నికల్లో జరిగే గొడవల్లో పాల్గొనవద్దని, కఠిన శిక్షలు ఉంటాయని సీఐ దాచేపల్లి రంగనాథ్ అన్నారు. సింగరాయకొండ సర్కిల్‌కార్యాలయంలో బుధవారం రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. సీఐ రంగనాథ్ మాట్లాడుతూ రౌడీషీటర్లు పోలింగ్ సమయంలో పోలీస్‌స్టేషన్‌లో సరెండర్ కావాలని, నిబంధనలు అతిక్రమించినట్లయితే తహశీల్దార్ వద్ద బైండోవర్ చేస్తామని, భారీ జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఎస్సై టి.శ్రీరా పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన

హనుమంతునిపాడు: మండలం కేంద్రంలో ఓటర్లకు ఓటు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తొలుత తహసీల్దార్ కార్యాలయం నుంచి ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. దేశ పౌరునిగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని గెలిపించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు,. సర్వేయర్ కాకర్ల రమణయ్య, కార్యాలయ సిబ్బంది షేక్ సైదులు, రసూల్, వీఆర్వోలు వెంకటనర్సయ్య, పురషోత్తం , బాదుర్ల, వెంకటస్వామి పాల్గొన్నారు.

897 పొగాకు బేళ్లు కొనుగోలు

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో బుధవారం జరిగిన వేలంలో 897 పొగాకు బేళ్లు కొనుగోలు చేశారు. ఆలకూరపాడు, రావివారిపాలెం, అనంతవరం, పాలేటిపాడు, జయవరం గ్రామాలకు చెందిన రైతులు 977 బేళ్లను వేలానికి తీసుకురాగా 897 బేళ్లను కొనుగోలు చేసి 80 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.236, కనిష్ట ధర రూ.220, సరాసరి ధర రూ.229.20 పలికింది. వేలంలో 32 మంది వ్యాపారులు పాల్గొన్నారని నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

పెదకండ్లగుంటలో కవాతు

కొండపి(మర్రిపూడి): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పెద్దకండ్లగుంటలో సీఐ పాండు రంగారావు పర్యవేక్షణలో కేంద్ర బలగాలు బుధవారం రాత్రికవాతు నిర్వహించాయి. ఈ సందర్భంఘా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో ఎవరైన ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు సృష్టించినా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం వాహనాలను తనిఖీ చేశారు. ఏఎస్సై అంకారావు, హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు దుర్వినియోగం కాకూడదు

కనిగిరి రూరల్: నాగార్జున సాగర్ కాలువ నీరు వృథా కాకుండా, దుర్వినియోగం కాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో చర్యలు చేపట్టాలని ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్ అన్నారు. స్థానిక డివిజనల్ కార్యాలయంలో బుధవారం దర్శి రెవెన్యూ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ జాన్ ఇర్విన్ మాట్లాడుతూ వీఆర్వో, వీఆర్‌ఏ, ఆర్‌డబ్ల్యూఎస్, ఏఈఈ, మహిళా పోలీస్ సిబ్బందితో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయాలన్నారు. నాగార్జున సాగర్ నీరు విడుదల చేస్తున్న నేపథ్యంలో వినియోగదారులందరికీ సక్రమంగా నీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి వలసల పర్వం


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దద్దాల నారాయణ


పాతస్టేట్‌బ్యాంక్‌రోడ్డులో పార్టీలో చేర్చుకుంటున్న దద్దాల

- టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలోకి 85 కుటుంబాలు చేరిక

పామూరు: పామూరుతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. పామూరుకు చెందిన పలువురు ముస్లింలు, హిందువులు స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఏఎంసీ వైస్ ఛైర్మన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్.చాంద్‌బాషా, ఎంపీటీసీ షేక్.అబ్దుల్ ఆధ్వర్యంలో 55 కుటుంబాల వారు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరగా వారికి దద్దాల నారాయణయాదవ్ కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ఖాజాహుస్సేన్, మస్తాన్, నారాయణ, సైదాబితో పాటు పలు కుటుంబా లవారు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై వైఎస్సార్ సీపీలో చేరినట్లు తెలిపారు.

పాతస్టేట్‌బ్యాంక్‌రోడ్డులో

స్థానిక పాతస్టేట్‌బ్యాంక్ రోడ్డులో షేక్.ఖాజావలి, షేక్.షంషూర్, షేక్.హాజీగౌస్ ఆధ్వర్యంలో 30 కుటుంబాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీని వైఎస్సార్ సీపీలో చేరారు. ఈసందర్భంగా వారికి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పార్టీ కండువాలు కప్పి వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానించారు. డాక్టర్ దద్దాల మాట్లాడుతూ ముస్లింలకు దివంగత సీఎం డాక్టర్ వైఎస్సార్ 4 శాతం రిజర్వేషన్లు కల్పించి వారికి దన్నుగా నిలిచారన్నారు. వైఎస్సార్‌సీపీ పేదల పార్టీ అని, పేదల సంక్షేమంకోసం సీయం జగన్ మోహన్‌రెడ్డి కులం, మతం, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలుచేసి పేదల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు ఇన్‌చార్జ్ దద్దాలను ఘనంగా సన్మానించారు. పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, ఏయంసీ వైస్ ఛైర్మన్ షేక్.చాంద్‌బాషా, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల వెంకట సాయికిరణ్, సర్పంచ్ ఎ.రాగమ్మ, అంబటి కొండారెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, కోఆప్షన్ నాయబ్‌రసూల్, జె.గోవిందయ్య, కే.రవికుమార్‌రెడ్డి, కేతు రమేష్‌రెడ్డి, షేక్.గయాజ్, షేక్.షబ్బీర్, షేక్.సలాం ఖాజామొహిద్దీన్, గుడిమెట్ల వేణు, ఇర్రి క్రిష్టారెడ్డి, జాజం శ్రీరాములు, షేక్.బాషా మొహిద్దీన్, రుస్సుం మీరావళి, గాయకవాడ సుభాషిణి, పద్మ, ఎంపీటీ నాయబ్, శ్యామల మాల్యాద్రి, ఇర్రి వినోద్, జే.సునీల్, చింతం బాలిరెడ్డి, పి.బాలసిద్దయ్య, యాటా రాఘవేంద్ర, పలువురు పాల్గొన్నారు.

రంజాన్ శుభాకాంక్షలు


మంత్రి సురేష్


బుర్రా మధుసూదన్


దద్దాల నారాయణ

సింగరాయకొండ(మర్రిపూడి)/ కనిగిరి రూరల్/కందుకూరు: ముస్లింలకు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్, కందుకూరు, కనిగిరి అభ్యర్థులు బుర్రా మధుసూదన్ యాదవ్, దద్దాల నారాయణ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో ముప్పై రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం గురువారం నిర్వహించుకునే రంజాన్ (ఈద్- ఉల్- ఫితర్) పండుగను నియోజకవర్గంలోని ముస్లింలంతా సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. అల్లాహ్ కృపతో సర్వమానావళి సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో విరజిల్లాలని ఆకాంక్షించారు.

వైఎస్సార్ సీపీలోకి 28 కుటుంబాలు చేరిక


మంత్రి సురేష్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నేతలు

సింగరాయకొండ(మర్రిపూడి): సింగరాయకొండ మండల కేంద్రంలోని ఆంజనేయనగర్‌కు చెందిన 28 కుటుంబాలు బుధవారం రాత్రి మంత్రి క్యాంపు కార్యాలయంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. మండల సీనియర్ నాయకులు యన్నాబత్తిన కార్తీక్, పి మణికంఠ ఆధ్వర్యంలో ఆంజనేయ నగర్‌కు చెందిన టీడీపీ సానుభూతిపరులు షేక్ లాలు, షేక్ మీరావలి, షేక్ బాబావలి, సైకం శ్రీనివాసరావు, ఎస్ గౌతమి, షేక్ రహంతుల్లా, షేక్ ఖాదర్‌భాషా, షేక్ సాహెబ్, ఎస్ యశ్వంత్, షేక్ ఖాలీబీ, షేక్ షకీల, షేక్ వేమాంబి, షేక్ నసీమా, షేక్ సలీమా, డి.శివకుమారి, టి.కళ్యాణ్, టి.అజయ్, జి.శశి, కె.అజయ్, కె.వంశీ, కె.మహేష్, షేక్ సుల్తాన్‌బీ, షేక్ కాశింబీ, షేక్ మౌలాలి, బి.సుమంత్, షేక్ సుభాని, బి.విమలమ్మ, షేక్ సుల్తాన్‌బీలు పార్టీలో చేరారు. వీరికి మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పార్టి కండువాలు కప్పి పార్టిలోకి ఆహ్వానించారు. పార్టీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, పార్టీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు రాచగర్ల పిచ్చయ్యయాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవి కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మానందరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు


బ్రహ్మానందరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు

పామూరు: మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన దూబగుంట్ల ఎంపీటీసీ సభ్యులు కోరె బ్రహ్మానందరెడ్డి(76) అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. ఈసందర్భంగా బుధవారం వెంకటాపుంలోని స్వగృహంలో సంతాపసభ నిర్వహించారు. ఈసందర్భంగా కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, పలువురు పార్టీ నాయకులు బ్రహ్మానందరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ పార్టీ సీనియర్ నాయకుని కోల్పోయిందని పార్టీకి ఆయనలేని లోటు తీర్చలేనిదన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, అంబటి కొండారెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, రైతువిభాగం అధ్యక్షుడు కందుల శ్రీనివాసరెడ్డి, గోవర్ధనరాధాకృష్ణ, శ్రీరాం శ్రీను, పుట్లూరి యోగీశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం


పామూరులో ఇంటింటి ప్రచారంలో దద్దాల మంజుభార్గవి

పామూరు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకోవాలని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ సతీమణి దద్దాల మంజుభార్గవి అన్నారు. పామూరులోని కరెంట్ ఆఫీస్ కాలనీ, వడ్డెపాలెంలలో బుధవారం ఇంటింటికి వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా దద్దాల మంజుభార్గవి మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లో రూ.లక్ష నుంచి రూ.10 లక్షల లబ్ధి చేకూరిందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయన్నారు. ఎంపీపీ గంగసాని లక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, కోఆప్షన్ షేక్.నాయబ్‌రసూల్, ఏఎంసీ వైస్ ఛైర్మన్ షేక్.చాంద్‌బాషా, యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, అంబటి కొండారెడ్డి, ఇర్రి కృష్ణారెడ్డి, షేక్.అబ్దుల్, జే.గోవిందయ్య, యాటా రాఘవేంద్ర, యం.నారాయణరెడ్డి, షేక్.గయాజ్, సర్పంచ్ రాగమ్మ, చల్లా సుబ్బారావు, చెనికల శ్రీను, గాయకవాడ సుభాషిణి, పద్మ, జి.వెంకటేశ్వరరెడ్డి, ఎంపీటీ నాయబ్, రంగారెడ్డి, మీరావళి, పుట్లూరి శివ, కొత్తూరి రవి, మంచికంటి మధు, శ్రీరాం శ్రీను, ఓగూరి ఏడుకొండలు, గుర్రం వెంకటేశ్వర్లు, పి.సూరి, గాజులపల్లి శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

శ్రీనివాసరెడ్డిని పరామర్శించిన మంత్రి సురేష్


శ్రీనివాసరెడ్డిని పరామర్శిస్తున్న మంత్రి సురేష్

టంగుటూరు: మండలంలోని ఎం నిడమానూరు గ్రామ నాయకుడు ఆలుక శ్రీనివాసరెడ్డిని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖమంత్రి, కొండపి అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పరామర్శించారు. ఒంగోలు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలుసుకున్న మంత్రి ఆస్పత్రికి చేరుకొని పరామర్శించి, ఆసుపత్రి వైద్యులు, శ్రీనివాసరెడ్డితో మాట్లాడారు. వల్లంరెడ్డి రమణారెడ్డి పాల్గొన్నారు.

నేడు మంత్రి సురేష్ పర్యటన

సింగరాయకొండ(మర్రిపూడి): రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సా సీపీ కొండపి అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ గురువారం సింగరాయకొండ, టంగుటూరు మండలాల్లో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉదయం 8:30 గంటలకు రంజాన్ పర్వదినం సందర్భంగా సింగరాయకొండలోని ఈద్గామిట్టలో ముస్లింలతో కలిసి ప్రార్థనలలో పాల్గొంటారు. 9:30 గంటలకు టంగుటూరు మండలంలోని మల్లవరప్పాడు, వల్లూరు, సూరారెడ్డిపాలెం, టి.నాయుడుపాలెం గ్రామాల్లో పల్లెపల్లెకు సిద్ధం, మాటామంతి కార్యక్రమాల్లో పాల్గొంటారు. సాయంత్రం 4 గంటలకు టంగుటూరు మండలం జమ్ములపాలెం, వాసేపల్లిపాడు గ్రామాల్లో పల్లెపల్లెకు సిద్ధం, మాటామంతీ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు సురేష్ క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది


ఒక్క అవకాశం ఇవ్వండి

- కొండపిని అభివృద్ధి చేస్తా
- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి సురేష్


సింగరాయకొండ-పాకల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సురేష్

సింగరాయకొండ (మర్రిపూడి): ఒక్క అవకాశం ఇవ్వండి కొండపి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, వైఎస్సార్‌సీపీ కొండపి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ప్రజలకు భరోసా ఇచ్చారు. సింగరాయకొండ మండలం పాకల పంచాయతీ పల్లెపాలెంలో బుధవారం రాత్రి కార్యకర్తల సమావేశంలో మంత్రి సురేష్ పాల్గొన్నారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ తాను ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన మూడు నెలల్లోనే నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానన్నారు. విద్యుత్ స్తంభాలు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి విద్యుత్ సమస్య పరిష్కరించానని గుర్తు చేశారు. మత్యకారుల పాలెంలలో తన స్వంత నిధులతో గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేశానని వివరించారు. రూ.1.15 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకొచ్చి పార్టీలకు అతీతంగా పంపిణీ చేశానని అందులో టీడీపీ వారు కూడా ఉన్నారని గుర్తు చేశారు. మూడు నెలల్లోనే తాను ఇంతచేస్తే తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కొండపి అభివృద్ధి ఏవిధంగా ఉంటుందో అర్థం చేసుకోవాలన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబుది నరం లేని నాలుక అని గ్రామ వలంటీర్ వ్యవస్థపై ఆయన మాట్లాడే మాటలే ఇందుకు నిదర్శనమన్నారు. మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెంచటానికి అవసరమైన అన్ని చర్యలు చేపడతానని మంత్రి సురేష్ భరోసా ఇచ్చారు. కొండపి ఎమ్మెల్యేగా తనను, ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ముందుగా బస్టాండ్ సెంటర్ నుంచి మంత్రికి పాకల గ్రామస్తులు, మత్స్యకారులు అఖండ స్వాగతం పలికారు. పార్టి వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, పార్టీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు రాచగర్ల పిచ్చయ్యయాదవ్, ఎంపీటీసీలు గోళ్లమూడి అశోక్‌కుమార్‌రెడ్డి, ఏపూరి శ్రీనివాసులు, కొండూరి అంకయ్య, కేశవరపు కృష్ణారెడ్డి, గొల్లపోతు గోవర్ధన్, కుర్రు ప్రసన్నకుమార్, వాయిల తాతయ్య, ప్రళయకావేరి రోశయ్య, వాయిల బుజ్జమ్మ, ఉపసర్పంచ్ బల్లెల ప్రభాకరరెడ్డి, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగించుకోవాలి


మాట్లాడుతున్న ఏఎస్పీ

టంగుటూరు: ప్రశాంత వాతావరణంలో ఓటుహక్కు వినియోగించుకోవాలని ఏఎస్పీ నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని పొందూరులో బుధవారం ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియకు ఎవరైనా ఆటంకపరిస్తే ఉపేక్షించేదిలేదన్నారు, అల్లర్లు, గొడవలకు దూరంగా ఉండాలని గ్రామస్తులకు సూచించారు. ప్రశాంత జీవనానికి భంగం కల్గిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కేసుల్లో ఇరుక్కుపోయి జీవితాలు నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. అనంతరం మండలంలోని సమస్యాత్మక గ్రామల గురించి చర్చించారు. ఆర్వో కుమార్, సింగరాయకొండ సీఐ దాచేపల్లి రంగనాథ్, తహసీల్దార్ కుటుంబరావు, జరుగుమల్లి ఎస్సై వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


ఇంటింటి ప్రచారంలో దద్దాల నారాయణ యాదవ్, పీడీసీసీబీ చైర్మన్ ప్రసాద్‌రెడ్డి

దద్దాలకు బ్రహ్మారథం

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్‌కు గ్రామాల్లో బ్రహ్మారథం పట్టారు. మండలంలోని యడవల్లి సచివాలయం పరిధిలోని యడవల్లి, ఎర్ర ఓబన పల్లి, దిరిశవంచ కమ్మవారిపల్లి గ్రామాల్లో బుధవారం రాత్రి జరిగిన వైఎస్సార్ సీపీ గడప గడపకు ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదేనన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వార ప్రజలకు పరిపాలన చేరువ చేశారని కొనియాడారు. అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలను ప్రతి గడపలో అందచేశామన్నారు. టీడీపీ ప్రభుత్వంలో పచ్చ చొక్కాల వారికే సంక్షేమ పథకాలు దక్కేవని గుర్తు చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మళ్లీ సీఎం చేయాలని కోరారు. పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిందన్నారు. దద్దాల నారాయణను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు కాసుల గురవయ్య, సర్పంచ్ గుంటూరు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ప్రసాద్‌రెడ్డి, సిరా రెడ్డి, మాజీ ఎంపీటీసీ జీవరత్నం, పార్టీ మండల యూత్ అధ్యక్షుడు మాలీ యాదవ్, కత్తి యోగయ్య, మోషే, రావి సుబ్బారావు, నాయకులు మల్లికార్జున, రమేష్, శ్రీను, రమణయ్య, బ్రహ్మయ్య, పొదిలి వెంకటయ్య, పొదిలి చెన్నయ్య, కోలా విలియం, కోలా పెద్ద మార్కు, కోలా చంటి, సామేలు, యోహను, నెహెమ్యా, గాంధీ, వంగేపురం జీవరత్నం మన్నేల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

144 మద్యం బాటిళ్లు స్వాధీనం


స్వాధీనం చేసుకన్న మద్యం బాటిళ్లతో సెబ్ సీఐ

జరుగుమల్లి: మండల పరిధిలోని కె. బిట్రగుంట నుంచి సింగరాయకొండ మండలం పాకల వైపు అక్రమంగా మద్యం తరలిస్తుండగా సెబ్ సీఐ నరసింహారావు మెరుపు దాడి చేసి పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే..పెద్దబోయిన శ్రీకాంత్ కె.బిట్రగుంట ప్రభుత్వ మద్యం దుకాణం నుంచి 144 బాటిళ్లను తీసుకొని వస్తుండగా సెబ్ సీఐ నరహరిని చూసి ద్విచక్రవాహనాన్ని వదిలేసి పారిపోయాడు. సీఐ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న ప్రభుత్వం దుకాణంలో పనిచేస్తున్న ఏడుకొండలు సైతం పరారయ్యాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాదాసీదాగా మండల సమావేశం

జరుగుమల్లి: మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ బెల్లం నిర్మల అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల నియమావళి దృష్ట్యా ఎటువంటి చర్చలు నిర్వహించకుండానే ఎంపీపీ సమావేశాన్ని ముగించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ పులి బిక్షాలు, ఎంపీటీసిలు బెల్లం భానుప్రియ, పాటిభండ్ల భవాని, నూతలపాటి వెంకటేశ్వర్లు, పుల్లగూర మధు, గృహనిర్మాణ ఏఈ అవినాష్, ఏపీఎం భాగ్యలక్ష్మి, ఏపీఓ కొక్కిలిగడ్డ నాగరాజు, ఎంఈఓ బత్తల నాగేంద్రవదన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేష్ పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన


ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న ఆర్డీఓ

కనిగిరి రూరల్: ఎన్నికల నిర్వహణపై సెక్టార్ అధికారులు, తహసీల్దార్లకు స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ జాన్ ఇర్విన్ ఈవీఎం మిషన్లను ట్రైల్ రన్ చేయించి ఎన్నికల ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించారు. ఆరు మండలాలకు చెందిన 39 సెక్టార్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల విధులు, సెక్టార్ అధికారుల బాధ్యతల తదితర అంశాల గురించి వివరించారు.

ముమ్మరంగా తనిఖీలు

మర్రిపూడి: స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఎస్సై శివబసవరాజు ఆధ్వర్యంలో బుధవారం ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పొదిలి- టంగుటూరు రహదారిపై కార్లు, ఆటోలు, పలు ద్విచక్రవాహనాలను తనిఖీలు నిర్వహించారు. అనంతరం పోలీస్ సిబ్బందితో కవాతు నిర్వహించారు. ఓటు ఎంతో విలువైందని, నచ్చినవారికి ఎవరు ఓటు వారు ప్రశాంతంగా వేసుకోవాలన్నారు. అనవసరమైన గొడవలు చేసుకుని కేసులు పెట్టించుకుని, విలువైన భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచించారు.